

అనుదినం.. జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్

08 పేజీలు | బుధవారం 01 నవంబర్ 2023 | www.navatelangana.com

పెద్ద ఎక్లారా గురుకుల పాఠశాల కళాశాలలో

ఇంటర్ విద్యార్థి అనుమానాస్పదమృతి

- తల్లిదండ్రులు, బంధువుల ఆందోళన
- భారీ బందోబస్తు



వార్త మెయిన్ పేజీలో...

వికలాంగుల సంక్షేమం మరిచిన పార్టీలు

- బీజేపీ, దాని మిత్ర పక్షాలను ఎన్నికల్లో ఓడించండి
- ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె వెంకట్, యం అడివయ్య

3లో...



కామారెడ్డిని

అభివృద్ధి చేసేందుకే కేసీఆర్ వస్తున్నారు

- కామారెడ్డి అభివృద్ధికి వందల కోట్లు కేటాయించాం
- మేనిఫెస్టోలో లేని పనులను చేశాం
- 9న కేసీఆర్ నామినేషన్
- కామారెడ్డి సభలో కేటీఆర్



మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకే కేసీఆర్ కామారెడ్డికి వస్తున్నాడని, ఇప్పటికే కామారెడ్డి అభివృద్ధికి వందల కోట్లు కేటాయించినట్లు టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. మంగళం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మార్కెట్ ఆవరణంలో నిర్వహించిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కామారెడ్డికి గోదావరి జలాలను తెప్పించి గ్రామ గ్రామానికి అందించి ససిశ్యామలం చేస్తామన్నారు. రాష్ట్రంలో 114 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించగా అందరు దృష్టి కామారెడ్డి పై ఉందని అందుకు కారణం సీఎం కేసీఆర్ ఇక్కడ పోటీ చేయడమే కారణమన్నారు. నవంబర్ 9 న కేసీఆర్ నామినేషన్ వేయడానికి కామారెడ్డికి వస్తున్నారని, షబ్బీరల్లి స్థానంలో రేవంత్ రెడ్డి వస్తారట, ఆయన ఏం చేస్తాడని ప్రశ్నించారు. కేసీఆర్ వచ్చాక కామారెడ్డి భూములకు డిమాండ్ పెరుగుతుందని, ఇక్కడి నుంచి 60 కిలోమీటర్ల వరకు సిరిసిల్ల, మెదక్, ఎల్లారెడ్డి తదితర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. గజ్వేల్ ఎలా అభివృద్ధి చెందిందో కామారెడ్డి అలా అభివృద్ధి చెందుతుందని, కామారెడ్డికి ప్రత్యేక అధికారిని నియమించి అతని ద్వారా అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటికే కామారెడ్డి అభివృద్ధి కోసం వందల కోట్లు కేటాయించామన్నారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యాలయం, మెడికల్ కళాశాల తదితర అభివృద్ధి పనులు జరిగాయి అని పేర్కొన్నారు. నవంబర్ తొమ్మిదిన కామారెడ్డిలో నామినేషన్ వేయడానికి కేసీఆర్ వస్తున్నారని, ఈ కార్యక్రమానికి ఇంటింటి నుండి ముగ్గురు చొప్పున రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 100 ఓటర్లకు ఒక ఇన్చార్జిని నియమించామన్నారు. ఇన్చార్జులు ప్రతి ఇంటింటికి వెళ్లి కల్యాణ లక్ష్మి, రైతుబంధు, ఆసరా పింఛన్లు, రైతు బీమా తదితర పథకాల గురించి ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. మూడవసారి టిఆర్ఎస్ అధికారంలోకి రాగానే కేసీఆర్ భరోసా ద్వారా పింఛన్ల పెంపు, తెల్ల కార్డుపై సన్న బియ్యం, ప్రతి ఒక్కరికి కేసీఆర్ బీమా, 18 ఏళ్ల నుండి ఆడబిడ్డకు రూ.3000, రూ.400కే సిలిండర్ ఇస్తామని అన్నారు. మేనిఫెస్టోలో లేని హామీలను గతంలో అమలు చేసినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం మిగతా 2లో...

బాన్సువాడ టికెట్‌కోసం తిప్పలు

- బిజెపి నుంచి కాంగ్రెస్‌లోకి మాల్యాద్రి రెడ్డి
- ఏ మలుపు తిరుగుతుందో?
- అయోమయంలో కార్యకర్తలు

నవతెలంగాణ-వర్ని

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బాన్సువాడ అభ్యర్థిని ఖరారు చేయటంలో ఎక్కువ సమయం తీసుకోవటంతో నియోజకవర్గంలో రోజు రోజు కార్యకర్తలు డీలా పడుతున్నట్లు సమాచారం. అధికార పార్టీ కార్యకర్తలు ప్రచారం చేస్తూ ప్రజల వద్దకు వెళితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏమి చేయలేని దుస్థితి ఉందని కార్యకర్తలు అధిష్టానం తీరుకు అయోమయానికి గురవుతున్నారు.

16 మందిలో మరొక్కరు మాల్యాద్రిరెడ్డి

గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయటానికి సిద్ధపడ్డారు. కాసుల బాలరాజు ఉండటంతో విత్‌డ్రా చేసుకొని పార్టీకి సేవ చేస్తానని నమ్మపలికి కొద్ది రోజులో బీజేపీ పార్టీలో చేరారు. దీనితో మాల్యాద్రి నియోజకవర్గంలో మంచి పేరు కాస్త పోయింది. మళ్ళీ మాల్యాద్రి మధ్యలో వచ్చి పట్టు ఉన్న కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు అవుతుంది అని కార్యకర్తలు అనుకుంటున్నారు.

ఇన్ని రోజులు పార్టీ కోసం స్థానికంగా ఉండి, కార్యకర్తలకు కష్టం వచ్చిన అండగా ఉంది మేము ఇప్పుడు బిజెపి టికెట్ ఇవ్వకుంటే కాంగ్రెస్ లోనికి వస్తే కష్టంచేసిన మా సంగతి ఏమిటి అని పాత లీడర్స్ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిపై భగ్గుమంటున్నట్టు సమాచారం. 16 మంది మళ్ళీ హైదరాబాద్‌లో అధిష్టానం వద్ద పోరు చేస్తున్నారని సమాచారం.

కాంగ్రెస్ టికెట్ ఎవరికి దక్కుతుంది?

కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఇదే గ్రూప్ రాజకీయాలు చేస్తూ అపోజిట్ పార్టీని గెలిపించడానికి కొందరు కుట్ర రాజకీయం చేస్తున్నారనేది స్పష్టంగా కనబడుతుందని కార్యకర్తలు అనుకుంటున్నారు. ఇప్పుడు అధిష్టానం 17 మందిలో ఎవరికి టికెట్ ఇస్తుందో అని అయోమయంలో కార్యకర్తలు ఉన్నారు.

టికెట్ కోసం కోటి తిప్పలు.

పొట్ట కూటి కోసం కోటి తిప్పలు అన్నట్లు మారింది బాన్సువాడ మిగతా 2లో...



పోలింగ్ విధులపై అవగాహన ఉండాలి

- పీఓ, ఏపీఓల శిక్షణా తరగతుల్లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

పస్తుత శాసన సభ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 30 న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణా తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లతో నివృత్తి చేసుకోవాలని మిగతా 2లో...

కొనుగోలు కేంద్రాల్లో...

రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్

నవతెలంగాణ-కామారెడ్డి

ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం అధికారులు, రైస్‌మిల్ యజమానులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2,92,105 మంది రైతులు 6.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించే వీలుందని అంచనాలు వేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, తేమ కొలిచే యంత్రాలు, ధాన్యాన్ని శుభ్రపరిచే యంత్రాలు, టార్పల్లినులు అందుబాటులో ఉంచాలని కోరారు. గన్ని సంచుల కొరత లేకుండా చూడాలన్నారు.



మాట్లాడుతున్న జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్

మిల్లులకు ధాన్యం వచ్చిన వెంటనే అన్లోడింగ్ చేయాలన్నారు. ధాన్యం రవాణాకు అవసరమైన లారీలను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. జిల్లాలో 39 బాయిల్డ్, 100 రా రైస్ మిల్లులు ఉన్నాయని తెలిపారు. హమాలీల కొరత లేకుండా చూసుకోవలసిన బాధ్యత రైస్ మిల్లుల యజమానులపై ఉందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సహకార సంఘాలు, మార్కెట్ కమిటీ, ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా భూగర్భ జలాల శాఖ మిగతా 2లో...

c m y k

మొదటి పేజీ తరువాయి

కామారెడ్డిని అభివృద్ధిచేసేందుకు ..

హామీలు ఇచ్చిన తర్వాత అమలు చేస్తామని అన్నారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే నాయకులపై చర్యలు తప్పవని ఈ సందర్భంగా నాయకులను హెచ్చరించారు. మునిసిపల్ వైస్ చైర్మన్ తీరు కారణంగా సస్పెండ్ చేశామని వారు కాంగ్రెస్లో చేరినట్లు పేర్కొన్నారు. ఎంతటి వారైనా చర్యలు తప్పవని కేటీఆర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంప గోవర్ధన్, ఉడత అకాడమీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ టికెట్‌కోసం..

మొదటి పేజీ తరువాయి

నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థుల పరిస్థితి నామినేషన్లు వేసే సమయం దగ్గర పడ్డ ఇంకా 2 వ తేదీ నవంబర్ రోజు వరకు కూడా అభ్యర్థులను ప్రకటించే ఆస్కారం లేదని సమాచారం. దీంతో కొందరు హైదరాబాద్ లోనే మకాం వేశారు. టికెట్ ఇచ్చే వరకు అక్కడే అనేలా అభ్యర్థుల పరిస్థితి నెలకొంది. దీనితో టికెట్ కోసం కోటి తిప్పలు తప్పటం లేదు.

పార్టీకి మోసం చేసి, పక్క నియోజకవర్గ వ్యక్తులకు ఇస్తే మద్దతు ఇవ్వం

నియోజకవర్గంలో అధికార పార్టీ నుంచి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎదుర్కొని ఉన్న మా 16 మందికి కాకుండా పార్టీకి వెన్నుపోటు పొడిచే వ్యక్తికీ,ప్రక్క నియోజకవర్గం వ్యక్తులకు టికెట్ ఇస్తే ఊరుకునేది లేదనే వాదన అధిష్టానంతో చర్చలు జరుగుతున్నాయని సమాచారం. నియోజకవర్గం నుంచి దరఖాస్తు చేసిన వారిలో ఎస్టీ అభ్యర్థి అంబర్ సింగ్ అధికార పార్టీకి ధీటుగా చందూర్ మండల జడ్పీటీసీగా, జడ్పీ ఫ్లోర్ లీడర్‌గా కొనసాగుతున్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చిన తాను మాత్రం ఎనుకకు రాలేదు. పార్టీ మారలేదని మంగళవారం నవ తెలంగాణ దినపత్రికతో మాట్లాడారు. నియోజకవర్గంలో ఎస్టీ, ఎస్సి, బీసీ ఓట్లు తనకు మద్దతు ఇస్తున్నాయని, రిజర్వేషన్ ద్వారా టికెట్ తనకు అధిష్టానం ఇస్తోందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. పార్టీలు మార్చే వారు, ఓడిపోతే నియోజకవర్గంని వదిలివెళ్లేవారిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. నేను జడ్పీటీసీ గా గెలిచి పార్టీని నియోజకవర్గం లో కాంగ్రెస్ నుంచి జడ్పీ స్థాయిలో ప్రజల సమస్యల పై ప్రశ్నించిన గొంతుకను అని తెలిపినారు. చివరికి ఎవరికి టికెట్ ఇస్తుందో అనేది డైలామాలో ఉంది. రేపటి వరకు వేచి చూడాల్సిందే అంటున్నారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు..

మొదటి పేజీ తరువాయి

అధికారి సతీష్ యాదవ్ మాట్లాడుతూ.. వాల్టా చట్టం ప్రకారం రైస్ మిల్ యజమానులు బోర్లు వేయడానికి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు, జిల్లా మేనేజర్ అభిషేక్ సింగ్, రైస్ మిల్లర్స్, అధికారులు పాల్గొన్నారు.

బూత్ కార్యకర్తలది కీలకపాత్ర

బీఆర్ఎస్ సమావేశంలో ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గణేష్ బిగాల వైస్రాయ్ గార్డెన్ లో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం బూత్ కార్యకర్తల సమావేశంలో మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ బిగాల మాట్లాడుతూ..ఎన్నికలలో బూత్ కార్యకర్తలది కీలక పాత్ర అని అన్నారు. బూత్ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి .. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంఓ చేపట్టిన పథకాలను వివరించాలని తెలిపారను. నిజామాబాద్ నగరం జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత బూత్ కార్యకర్తలదన్నారు. నిజామాబాద్ నగరంలో స్వాతంత్రం వచ్చినప్పటి నుండి జరగని అభివృద్ధి కేవలం 9 సంవత్సరాలలో జరిగిందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను యుద్ధ ప్రాతికన పూర్తి చేశామన్నారు. ప్రతి ఇంటికి ఉచితంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి కనెక్షన్ ఇస్తామన్నారు. ప్రత్యేక వాటర్ ఫీడర్ లైన్‌ను ఏర్పాటు చేసి రోజు మంచి నీరు అందిస్తున్నామని అన్నారు. వర్షాలు కురవని సందర్భంలో మంచిప్ప రిజర్వాయర్, మాసాని, రఘునాథ చెరువు ఎండి పోయిన సందర్భంలో నిజాం సాగర్ నుండి నీరు విడుదల చేసి మంచి నీరు సరఫరా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిగాల గణేస్‌గుప్త

చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో ఎటువంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు శ్రీరామ్ సాగర్ నుండి భారీ పైప్ లైన్ నిర్మించామన్నారు.. ఈ పైప్ లైన్ ద్వారా 30 ఏండ్లు నీటి సరఫరా చేయొచ్చు నని అన్నారు. పాలన సౌలభ్యం కొరకు నూతన సమీకృత, కలెక్టర్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం నిర్మించామన్నారు.. ఆర్మూర్ రోడ్డు నుండి కాలూర్ రోడ్డు వరకు డబుల్ లైన్ రోడ్డు, సెంటర్ మీడియాన్ లైట్లు ఏర్పాటు చేశామన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ద్వితీయ శ్రేణి నగరాలకు పరిచయం చేస్తూ నగరంలో ఐటీ హబ్ నిర్మించి 400 మందికి ఉపాధి కల్పించామన్నారు. ముఖ్యమంత్రితో రైల్వే కమాన్ వద్ద జరిగే ఇబ్బందులను వివరించిన వెంటనే 25 కోట్ల రూపాయలతో అర్‌యుబి నిర్మించి ట్రాఫిక్ సమస్యను తీర్చామన్నారు. మినీ ట్యాంక్ బండ్ నిర్మించామన్నారు. మూడోసారి ఎమ్మెల్యే గా గెలిపిస్తే నగర ప్రజలకు 24 గంటలు మంచి నీరు అందిస్తామన్నారు. ఆసరా పింఛన్లు 2016 నుండి 5000 రూ.లకు, దివ్యాంగులకు 6000 పింఛన్ ఇస్తామన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని నేతలకు వివరించారు. నిజామాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసింది ఎవరు? సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నది ఎవరు అనేది వివరించి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయించాలన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్ ,మాజీ మేయర్ ఆకుల సుజాత ,బి.ఆర్.ఎస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, సూదం రవి చందర్,సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్,సిర్ప రాజు,యెనుగందుల మురళి, కార్పొరేటర్ లు నాయకులు పాల్గొన్నారు.

స్మైల్స్ పాఠశాలలో హులోవిన్స్ డే సెలబ్రేషన్

నవతెలంగాణ - ఆర్మూర్

పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ స్మైల్ పాఠశాలలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భయానకమైన స్పూకీ ఫన్నీ వస్త్రధారణ వంటి దుస్తులు ధరించే సమయం. ట్రిక్-ఆర్-ట్రీటింగ్, బోలుగా ఉన్న గుమ్మడికాయల నుండి జాక్-ఓ-లాంతర్ల, దెయ్యాలు మంత్రగత్తెలు పిల్లలకు ప్రసిద్ధి చెందిన దుస్తులు ధరించి స్కూల్ హాలోవీన్స్ డేని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ షబానా గోహర్ డైరెక్టర్ రఫీగోహర్, స్టాఫ్ సింధూర సవిత, ప్రసన్న, స్వప్న, సరిత, విమల, సిందూజ, రవళి, రోజా, సౌమ్య, ప్రసన్న, శ్రావణి, విద్యార్థులు పాల్గొన్నారు..

రెండు రోజుల పాటు ఎల్లమ్మ పండుగ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండలంలోని సంస్థాన్ సిర్నపల్లి గ్రామంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం, బుధవారం రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఉప సర్పంచ్ నవీన్ గౌడ్, గౌడ్ సంఘ సభ్యులు మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి సంస్థాన్ సిర్నపల్లి గ్రామమే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని అయన వివరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు శ్రీనివాస్ గౌడ్,రాజాగౌడ్, నరేందర్ గౌడ్, చిన్న శ్రీనివాస్ గౌడ్‌తో పాటు మహిళలు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ విధులపై

మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ.. హితవు పలికారు. ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫెలిసిటేషన్ సెంటర్లు, పీ.ఓ. లు, ఏ.పీ.ఓ. లకు అందిస్తున్న హ్యాండ్ బుక్, ఇతర పోలింగ్ సామాగ్రిని పరిశీలించి అందరికీ పంపిణీ జరిగేలా పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పీ.ఓలు, ఏపీఓలను ఉద్దేశించి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఇదివరకు ఎన్నికల విధులు నిర్వర్తించిన వారు సైతం ట్రైనింగ్ క్లాసులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల గురించి స్పష్టంగా తెలుసుకోవాలని సూచించారు. జాగ్రత్తగా విధులు నిర్వర్తిస్తే ఎలాంటి తప్పులకు ఆస్కారం ఉండదని అన్నారు. ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్‌ను ఉదయం ఆరు గంటలకు చేపట్టాలని సూచించారు. ఏజెంట్లు రావడంలో ఆలస్యం అయినట్లయితే, 15 నిమిషాలు వేచి చూసి అందుబాటులో ఉన్నవారి సమక్షంలోనే మాక్ పోల్ ప్రక్రియను జరపాలని అన్నారు. ఈసారి అన్ని పోలింగ్ కేంద్రాలలో వందకు వంద శాతం సి.సి కెమెరాల నిఘాలో పోలింగ్ నిర్వహిస్తున్నందున ప్రతి అంశం రికార్డింగ్ అవుతుందని తెలిపారు. మాక్ పోల్ నిర్వహించిన తరువాత తప్పనిసరిగా ఇన్ఫర్మేషన్ మొత్తం క్లియర్ చేసుకోవాలని, పోలింగ్ ప్రారంభానికి ముందే ఈ.వీ.ఎంలను అన్నివిధాలుగా సరిచేసుకోవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటలకు ప్రారంభం కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పంపిణీ కేంద్రంలో కేటాయించిన ఈ.వీ.ఎంలను తీసుకొని నిర్దేశించిన పోలింగ్ స్టేషన్లకు చేరుకోవాలని, ఇతర వేరే ఏ ప్రాంతాలకు కూడా వెళ్లకూడదని ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి సర్వీస్ ఓటరు కింద ఫారం-12 ఇవ్వడం జరుగుతుందని, మలివిడత శిక్షణ తరగతులకు హాజరయ్యే సమయంలో వాటిని అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ కె.రాజేంద్రకుమార్ తదితరులు ఉన్నారు.

అర్చరీ నేషనల్ గేమ్స్ అబ్జర్వర్‌గా ఈగ సంజీవ రెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

గోవాలో జరుగుతున్న 37 వ నేషనల్ గేమ్స్‌కు అబ్జర్వర్‌గా జిల్లా అర్చరీ అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఒలింపిక్ అధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి విధులు నిర్వహించబోతున్నట్టు హైదరాబాద్ అర్చరి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరవింద్ ఒక్క ప్రకటన లో తెలిపారు. ఒలింపిక్ సంఘ అధ్యక్షులు ఈగ సంజీవ రెడ్డి జిల్లా క్రీడా సంఘాలు అభినందనలు తెలుపుతూ, హర్షం వ్యక్తం చేశారు.



IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT : L.B. NAGAR O.S.NO.364 OF 2023

Between:
State Bank of India,
PBB Vaidehinagar Branch,
Ranga Reddy
.....Plaintiff

AND

Smt.Gadmoor Rani
.....Defendent

To,
Smt.Gadmoor Rani, W/o.Solomon Raju, H.No.7-141/11, Road No.6, Laxmi Priya Nagar, Mubarak Nagar, Armoor,Nizamabad-503003

Please take notice that as you are evading taking notices sent by the Hon'ble Court, notice to you in this daily has been ordered by the Hon'ble Court and you are hereby directed to appear either in person or through duly instructed Advocate at 10:30 A.M. on **16-11-2023** in the above mentioned Court or else the matter will be determined on the basis of the available material without any further notice to you as ordered by the court

SMT.RAPAKA ARUNA, ADVOCATE
11-78, Flat No.203, Sri Sai Manssion, Pragathinagar, Gaddiannaram, Hyderabad-500060, Cell:9030617991

PUBLIC NOTICE

This is to inform the General Public, Banks and Financial Institutions that Domakonda Ramaswamy s/o Narsaiah, Occu: Head Constable/CRPF R/o Bibipet Village & Mandal Dist: Kamareddy, having purchased the Southern Portion of Open Plot. 21 lies in Sy.No.212/1A, 212/1A1 vide LP.No.11/2000 admeasuring 105.75 Sq yards. bounded By: North: Plot of Dyavari Narsimlu. South: 30 feet Road.East: 20 feet wide Road. West:Plot of J.Gangadhar situated at Devanpally village of Kamareddy Mandal & Dist from its lawful owner Kalva Rajaiah under Regd. Sale Deed who in turn purchased the same under Regd. Sale Deed from Dyavari Narsimlu,the said Dyavari Narimlu purchased the same under Regd Sale deed vide Doct. No.116/2001 from its lawful owner Nittu Sathya Bai, Nittu Vitta bal, the said document i.e., 116/2001 was lost while travelling to Devanpally from Bibipet. Hence I hereby inform that, if any Person, Bank/s or financial institutions come across /finds/ Possessed my client aforesaid link Document No.116/2001 to his Property, return the same to under signed or if used that document illegally, my client will take legal action in the competent court of law against the Persons.

P.RATHNAKAR RAO,
Advocate H.No.5-4-6, Salbagh,
Kamareddy Town & District.
Mobile No.9393009414

PUBLIC NOTICE

This is to inform the general public, Banks and all financial institutions, that my Client Sri Lingannagari Ranjith Kumar S/o Lingannagari Srinivas Reddy, aged about (47) years, Occ: Business, R/o H. No: 11-1-19, MIGII-16, APIIB Colony, Kanteshwar, Nizamabad, While he travel from Vinayaknagar area, Nizamabad to Phulong, Nizamabad, and he lost the Original document "Registered Sale Deed Doc. No. 2325/1995, Dated: 28-08-1995, pertains to the schedule property "All that the Residential House bearing No. 32-180/1/21 on Plot No. 21 inSurvey No. 405, admeasuring 233.33 Sq. Yards or 195.05 Sq. Meters, Situated at Mallareddy Nagar, Under Alwal Municipality, Malkajgiri Mandal, Ranga Reddy District and Registration Sub-District Vallabhnagar and Registration District Ranga Reddy", who purchased the above schedule property from his Vendor Sri Ali Asgar Najmuddin Imani S/o Najmuddin Mulla Akberally Imani who purchased the above said schedule property from his Vendor Sri Bingi Mallesha S/o Late B. Narsimulu.

My Client reported about missing of the above said original documents to the concerned Police, and the Police Station, Town – IV, Nizamabad, after taking reasonable efforts for tracing of the same and got issued a Certificate No. 15202710231111498216, Dated: 30-10-2023.

Hence the General Public hereby informed that, whoever, having any objections, claims, rights or any sort of right over the said property with documentary proof reach/ write to the undersigned within (07) days from the date of publication of this notice, else subsequent claims cannot be entertained.

Date: 31-10-2023
Nizamabad.

R. Sri Rama Goud,
Advocate,
3-3-198, Maisamma Street,
Kotagalli,Nizamabad.
Cell No. 9440415406.

వికలాంగుల సంక్షేమం మరిచిన పార్టీలు

- బీజేపీ, దాని మిత్ర పక్షాలను ఎన్నికల్లో ఓడించండి
- ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె వెంకట్, యం అడివయ్య

నవ తెలంగాణ - కంఠేశ్వర్

అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ప్రకటించిన మేనిఫెస్టోల్లో వికలాంగుల సంక్షేమాన్ని విస్మరించాయని, ఈ ఎన్నికల్లో బీజేపీ, దాని మిత్ర పక్షాలను ఓడించాలని ఎన్ పి ఆర్ డి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె వెంకట్, యం అడివయ్య అన్నారు. ఈ మేరకు మంగళవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిజామాబాద్ జిల్లా కమిటీ సమావేశం పి కవిత అధ్యక్షతన సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో 43 లక్షల మంది ఉన్న వికలాంగుల


సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్

సంక్షేమం పట్ల రాజకీయ పార్టీలకు ఎందుకు చిత్తశుద్ధి లేదని ప్రశ్నించారు. నవంబర్ 30న జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల కోసం రాజకీయ పార్టీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలో ఆసరా పింఛన్లు తప్ప ఇతర ఏ అంశాలు లేవని తెలిపారు. ఆసరా పింఛన్లు మాత్రమే వికలాంగుల జీవితాలను మారుస్తాయా అని ప్రశ్నించారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా పింఛన్‌ను పదివేలకు పెంచాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కోసం పథకాలను ప్రకటించాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వికలాంగుల చట్టాలను అమలు చేయడం లేదన్నారు ఇప్పటివరకు దేశంలో అమలవుతున్న అనేక వికలాంగుల చట్టాలను రద్దు చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని విమర్శించారు. రాజకీయ పార్టీలన్నీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలని సవరించి వికలాంగుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా డిక్లరేషన్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం బసవరాజు పాటిల్, జిల్లా గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు గైని రాములు, జిల్లా నాయకులు నజీర్ , జి రాములు, సాయిలు, లక్ష్మి, పాండు, బిజ్జన్న, శ్రీనివాస్ చారి, గంగారం సావిత్రి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఖాజాపూర్‌లో బీఆర్ఎస్ గడప గడప ప్రచారం


ప్రచారం చేస్తున్న పార్టీ కార్యకర్తలు

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో మంగళవారం సర్పంచ్ చింతం నాగయ్య గడప గడపకు ఎన్నికల ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలో రాగానే అమలు చేసే సంక్షేమ పథకాలను ఆయన ఓటర్లకు వివరించారు. ఈ ఎన్నికలలో ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే మందర్నలో జ్ఞానేశ్వర్, ఊట్ పల్లిలో డీసీసీబీ డైరెక్టర్ గంగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో మాజీ సర్పంచ్ చిద్రపు గంగాధర్, మైసయ్య, షేరే కపిల్, అధ్యక్షులు గంగాధర్ పటేల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో గోసంగి కుల సభ్యులు, పార్టీల నేతల చేరిక

- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి వేముల

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న పాలన మెచ్చి కమ్మ ర్ పల్లి గోసంగి కుల సంఘ సభ్యులు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం వేల్పూర్ లోని తన స్వగృ హంలో పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి మం త్రి సాదరంగా ఆహ్వానించారు.అదేవిధంగా బాల్కొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కమ్మర్‌పల్లి మండల కేంద్రం నుండి


పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి వేముల

బీజేపీ, కాం గ్రెస్ పార్టీలకు చెందిన పలువురు, ఏర్గట్ల మండలం బటాపూర్ గ్రామానికి చెందిన నేతలు, మోర్తాడ్ మండల షెట్పల్లి గ్రామం నుండి వివిధ పార్టీలకు చెందిన యువకులు, భీంగ ల్ మండల పిప్రి గ్రామం నుండి వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, యువకులు పెద్ద ఎత్తున సుమారు 500 మంది వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

- ఆహ్వానించిన కాంగ్రెస్ అభ్యర్థి సునీల్ కుమార్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కమ్మర్ పల్లి, వేల్పూర్ మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కమ్మర్ పల్లి మండలంలోని అమీర్ నగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు 50 మంది క్యాతం గంగారెడ్డి, తిప్పిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో గుగులోత్ నాజం, గంగాధర్, కొంపల్లి రాజశేఖర్, ఎస్ కే సయ్యద్ తదితరులు ఉన్నారు.వేల్పూర్ మండలంలోని అమీనాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ రాజ గౌడ్, దశ గౌడ్, నర్సాగౌడ్, సకాయి వెంకట్ తదితరులు ఉన్నారు. వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కే.చిన్నయ్య, ఎం.అశోక్, అంజి, కిషోర్, లింబాద్రి, నితీష్, సృజన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.


కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న సునీల్ కుమార్

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ముత్యాల సునీల్ కుమార్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, ఆయన గెలుపు కోసం పనిచేయడానికి తామంతా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. అనంతరం ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే ఆరు గ్యారెంటీలను ప్రజలలోకి తీసుకెళ్లికాంగ్రెస్ పార్టీకి ఓటు వేసేలా చేయాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్మర్ పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకేట రవి, పాలెపు నరసయ్య, ఆయా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు బెయిల్ రావడంపై బైక్ ర్యాలీలు


మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-వర్ని

నారా చంద్రబాబును అరెస్ట్ చేసినప్పటి నుంచి వర్ని మండల అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు రిలే దీక్షలు 50 రోజుల పాటు చేసినట్టు కార్యదర్శి విఠల్ తెలిపారు. తమ దీక్షలు ఫలించి మంగళవారం చంద్రబాబుకు ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసినందుకు వర్ని సెంటర్లో డబ్బాకాయలు కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. సహకరించిన అఖిలపక్ష వారందరికీ రాష్ట్ర కార్యదర్శి విక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేక వీర్రాజు, ఏఎంసీ వైస్ చైర్మెన్ గోపాల్, సత్యనారాయణ, శ్రీహరి,మేక సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ -నిజామాబాద్ సిటీ

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 101 కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు స్కిల్ స్కాం కేసులో మధ్యంతర బెయిల్ వచ్చినందున, నిజామాబాద్ పార్లమెంట్ పరిధి


కొబ్బరికాయలు కొడుతున్న దృశ్యం

నిజామాబాద్ అర్బన్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కమ్మ సంఘం ఆధ్వర్యంలో మాధవ నగర్ సాయిబాబా టెంపుల్‌లో న్యాయం గెలిచింది అంటూ నినాదాలు చేస్తూ 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలని అవినీతి పాలకులకు వ్యతిరేకంగా ప్రచారం చేసి పెద్ద ఎత్తున ప్రజలలోకి వెళ్లాలని కోరుకున్నారు. అనంతరం మాధవ నగర్ నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్, రేంజర్ల సురేష్, కమ్మ సంఘం నిమ్మగడ్డ తరుణ్, కమ్మ సంఘం వేములపల్లి గోపి, దాసరి నాగేశ్వర్ రావు, మండవ రామకృష్ణ, ఎవిఎస్ నారాయణ, నాయుడు అంజానెలు, బొబ్బ నరసింహ, అంబిక సత్యనారాయణ, శంకర్ ముదిరాజ్, లవంగ రాజు, లక్ష్మి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

భూపతిరెడ్డికి జక్రాన్ పల్లి నేతల సాయం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

నిజాంబాద్ రూరల్ నియోజకవర్గం జక్రాన్ పల్లి గ్రామ యువజన నాయకులు భూపతిరెడ్డికి నామినేషన్ వేసేందుకు తమ వంతు సహాయంగా 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సొప్పరి వినోద్ పునీష్, సాయి చరణ్, దినేష్ నియామత్ అలీ, రైమత్ అలీ అషు రూరల్ యువజన విభాగం అధ్యక్షులు అమ్మాజీ నరేష్, మైనారిటీ అధ్యక్షులు సైకిల్ టెక్స్ అక్బర్ జక్రాన్ పల్లి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-బోధన్

ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుదర్శన్ రెడ్డి బోధన్ మండలంలోని అమ్దాపూర్, ఊట్ పల్లి, రాజీవ్ నగర్ తండా గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ మేనిఫెస్టో గురించి వివరించారు. సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 500లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఫించన్‌ను 4000లకు పెంచడం జరుగుతుందని, ఇండ్లు లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరి చేస్తామని ప్రకటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వమే కాని చేతల ప్రభుత్వం కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ప్రచారంలో నాయకులు గంగాశంకర్, నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మెన్ పద్మ, కౌన్సిలర్ శరత్ రెడ్డి, రవి, రాహుల లక్ష్మణ్, రమేష్, గణపతి రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డికి విరాళం

- గెలిపించుకుంటామన్న బాడ్సి గ్రామస్తులు

నవతెలంగాణ-మోపాల్



మోపాల్ మండలంలోని బాడ్సి గ్రామంలోని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు నిజామాబాద్ నియోజకవర్గ రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డికి విరాళం అందజేశారు. నామినేషన్ నిమిత్తం 10000 రూపాయలను భూపతిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో భూపతిరెడ్డి కచ్చితంగా గెలిచి తీరుతారని, 50 వేల ఓట్ల పైచిలుకు మెజార్టీతో ఆయనను గెలిపించుకుంటామని తెలిపారు. అలాగే తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అని, సోనియమ్మకు కానుకగా రూరల్ అభ్యర్థిని గెలిపించి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కేత్ జిల్లా అధ్యక్షుడు ముప్పగంగారెడ్డి మరియు డిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, మోపాల్ మండల అధ్యక్షుడు సాయి రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

బాజిరెడ్డికి మద్దతుగా

- అమ్రాబాద్, ఎల్లమ్మకుంటలలో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-మోపాల్

మోపాల్ మండలంలోని అమ్రాబాద్, ఎల్లమ్మ కుంట గ్రామాలలో మోపాల్ ఎంపిపి లతా కన్నిరం, జెడ్పిటిసి కమల నరేష్ ఆధ్వర్యంలో, రూరల్ నియోజకవర్గం ప్రస్తుత ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ఫలాలను ప్రజలకు తెలియజేశారు. మేనిఫెస్టో గురించి కూడా వివరించారు. తెలంగాణ వచ్చిన తర్వాత మండల అభివృద్ధి ఎలా ఉందో గతంతో పోల్చుకుంటూ వివరించారు. బాజిరెడ్డికి హ్యాట్రిక్ విజయాలని అందించాలని వారు కోరారు. కలిసికట్టుగా పనిచేసి 50 వేల ఓట్ల మెజార్టీతో గోవర్ధన్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో. ఎంపిటిసి సంగ్యా నాయక్, సర్పంచ్ పరశురాం, కార్యకర్తలు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఎడపల్లి

ఎడపల్లి మండలం పోచారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాడెం గంగారాం అనార్యోగ్యంతో నాలుగు రోజుల క్రితం మృతి చెందారు. విషయం


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

తెలుసుకున్న బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్ మంగళవారం పోచారం గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సాయిలు మృతికి గల వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మృతుని కుమారుడు ఇస్తారితో పాటు తాడెం సురేష్, జైతాపూర్ సహకార సంఘం అధ్యక్షులు కరటూరి సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక గ్రామస్తులు ఉన్నారు.

10 ఏళ్ళ పాలనలో అభివృద్ధి జరగలేదు

- ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వినయ్‌రెడ్డి
- పలుగ్రామాల్లో ప్రచారం

నవతెలంగాణ-డొంకేశ్వర్

బీఆర్ఎస్ ప్రభుత్వ 10 ఏళ్ళ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వినయ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని షాపూర్, కోమట్‌పల్లి, నికాల్‌పూర్, నూత్పల్లి డొంకేశ్వర్‌లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ గ్రామాల అభివృద్ధి అంత కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని అన్నారు. వ్యవసాయ ఆదారిత ప్రాంతలైన ఈ గ్రామాలకు లిఫ్ట్ లు ఏర్పాటు చేసి సాగు నీరు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. రైతులను దగా చేసిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. కాం గ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ, పంటలకు మద్దతు ధరలు, రైతులకు 15వేల పెట్టుబడి సాయం అందిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి దళి తులను దళిత బంధు పేరుతొ దగా చేస్తూ ఆశ చూపుతూ మభ్య పెడుతున్నాడని అన్నారు. డొంకేశ్వర్ మండల కేం ద్రానికి ఇప్పటికి స్పష్టమైన అధికారులు, కార్యాలయాలు లేవు అని తెలిపారు. కొత్తగా ఒక్క పీహెచ్‌సీలను కూడ ఏర్పాటు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇ వ్వాలి అని గెలిచిన 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమ లు చేస్తాం అని అన్నారు. చేతి గుర్తు కే మన ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ప్రచారంలో వినయ్‌రెడ్డి సతీమణి, మండల అధ్యక్షులు భూమేష్, నందిపేట్ మండల అధ్యక్షుడు మంద మైపాల్, ఆలూరు మండల అధ్యక్షులు విజయ్, నందిపేట్ కిసాన్ కేత్ శ్రీనివాస్, దేగం గంగారెడ్డి, సీనియర్ నాయకులు సాయన్న, నవనీత్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గోపి, జనరల్ సెక్రెటరీ చిన్నారెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ గోపి గౌడ్, వైస్ ప్రెసిడెంట్ ఉషన్న, యూత్ ప్రెసిడెంట్ వంశీ, నరేష్, సీనియర్ నాయకులు గంగారెడ్డి, అశోక్ మహేష్, పెద్ద రవి, అమిన్‌పాషా, మచ్చ పోషన్న, ముకేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వినయ్‌రెడ్డి


ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వినయ్‌రెడ్డి

ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

- ముస్కు భూమేశ్వర్

నవతెలంగాణ-ముప్కాల్

మండలకేంద్రంతోపాటు మండలంలోని గ్రామాల నుంచి అనగా గ్రామస్థాయి లోగల ప్రతి బూత్ స్థాయి నుంచి 200 మందికి పైగా ప్రజలను సీఎం కేసీఆర్ సభకు హాజరైయ్యేలా కార్యాచరణ రూపొందించడం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, ప్రజాప్రతినిధులతో ఆయా గ్రామాలలోని పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేశామన్నారు. వేల్పూర్ లో నవంబర్ 2న జరిగే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయడానికి సన్నాహాలు జరుగుతున్నట్లు తెలిపారు. మండలం నుంచి అధిక సంఖ్యలో ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, యువజన సంఘం నాయకులు, మహిళ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సామ వెంకట్ రెడ్డి, బద్దం నర్సారెడ్డి, సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, టౌన్ అధ్యక్షుడు పెంటు గంగాధర్, కో అప్షన్ సభ్యులు మునిరోద్దీన్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఉమ శంకర్, నల్లూరు ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ముస్కు భూమేశ్వర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే

మేనిఫెస్టోలోని హామీలు అమలు చేస్తాం

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోనీ శ్రీరాంపూర్, చిట్టాపూర్, బోదెపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ నియోజకవర్గంలో పదేళ్లుగా రౌడీ రాజ్యం అరాచకం జరుగుతుందని, మంత్రి ప్రశాంత్ రెడ్డి సామాన్య ప్రజలను బెదిరింపులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రజలపై దాడులు చేయాలని బీఆర్ఎస్ కార్యకర్తలకు పిలుపునిస్తూ రెచ్చగొడుతున్నారని తెలిపారు.బాల్కొండ నియోజకవర్గ ప్రజలు ఈ అరాచక మూక నుండి బయట పడి ప్రజాస్వామ్యాన్ని బ్రతికించుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మేనిఫెస్టో హామీలను అమలు చేస్తామని అందులో భాగమైన మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళా ఖాతాలో ప్రతినెల 2500 రూపాయలు జమ చేస్తామని తెలిపారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని రైతు భరోసా ద్వారా ప్రతి ఎకరాకు సంవత్సరానికి 15 వేల పెట్టుబడి సాయం అందిస్తామని రైతు పండించిన వరి పంటకు 500 బోనస్ ఇస్తామని తెలిపారు.చేయూత పథకం ద్వారా పింఛన్ ను 4వేలకు పెంచుతామని, ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు.ప్రజలు ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి, తనకు అవకాశం ఇవ్వాలని సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని కోరారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


మాట్లాడుతున్న సునీల్ కుమార్

కేసీఆర్ ప్రభుత్వంతోనే పేదల సంక్షేమం : ఎమ్మెల్యే షకీల్ ఆమేర్


ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షకీల్

నవతెలంగాణ- నవీపేట్

కేసీఆర్ ప్రభుత్వం తోనే తెలంగాణ రాష్ట్రంలో పేదల సంక్షేమం సాధ్యమవుతుందని షకీల్ అమేర్ అన్నారు. మండల కేంద్రంలో రోడ్ షో ద్వారా మంగళవారం ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి ప్రధాన రహదారి గుండా వెళ్లి పలు కాలనీలలో ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఆర్ఆర్ గార్డెన్ లో ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ అమలు కావడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మళ్లీ కరెంటు కష్టాలు కొని తెచ్చుకోవాల్సిందేనని అన్నారు. కాబట్టి ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాఆశీర్వాద సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పూర్ణానందం కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నవంబర్ 2న వేల్పూర్ స్పైస్ పార్క్ లో సీఎం కేసీఆర్ నిర్వహించబోయే ప్రజా ఆశీర్వాద సభకు నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, అంజిరెడ్డి, తుపాకుల శ్రీనివాస్ గౌడ్, పత్తిరెడ్డి ప్రకాష్, కట్కం సాగర్, అష్రాఫ్, క్యాతం సుభాష్, బోనగిరి రమేష్, దేవేందర్, వేశాల నర్సారెడ్డి, చిలక కిషన్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పూర్ణానందం

కాంగ్రెస్ పార్టీ లో చేరికలు

నవతెలంగాణ-మోర్తాడ్

మండలంలోని ధర్మారం, సుంకెట్ గ్రామాల్లోని పద్మశాలి సంఘం, ఇతరులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు నాయకులు తెలిపారు. బాల్కొండ కాంగ్రెస్ అభ్యర్థి సునీల్ రెడ్డి సమక్షంలో కుల సంఘం నాయకులు, రెండు గ్రామాల వారు 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తెలిపారు. బాల్కొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు లక్ష్యంగా పార్టీకి సేవ చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించండి మేనిఫెస్టో ప్రవేశపెట్టిందని అన్నారు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిసెంబర్ నెలలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని మాజీ ఎమ్మెల్సీ, నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. మంగళవారం ఇందల్ వాయి మండలంలోని ఇందల్ వాయి తండా, ఇతర గ్రామాలకు చెందిన బిజెపి, బీఆర్ఎస్, పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు డాక్టర్ ఆర్ భూపతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్, సీనియర్ నాయకులు నారాయణ నాయక్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి అహ్వానించారు. పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను, ఆరు గ్యారంటీ కార్డు లను ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని భూపతిరెడ్డి తెలిపారు.


సన్మానించిస్తున్న దృశ్యం

మండలంలో గడప గడపకు ప్రచారం

నవతెలంగాణ- రెంజల్

మండలంలోని 17 గ్రామ పంచాయతీల పరిధిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గడపగడపకు ప్రజారానికి మంగళవారం శ్రీకారం చుట్టారు. మండలంలో బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన సంక్షేమ ఫలాల గురించి ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. మండల కేంద్రమైన రెంజల్‌తో పాటు గ్రామాలలో మాఆర్ఎస్ పార్టీ నేతలు వికార్ పాషా, మీర్జా కలీమ్ బేగ్, నీల సింగిల్ విండో చైర్మన్ ఇమామ్ బేగ్. సాటాపూర్ ఎంపీటీసి ఎస్.కె అహ్మద్, సునీత బాబు నాయక్, వెల్మల సునీత నర్సయ్య, వాణి సాయి రెడ్డి, ఉప సర్పంచ్ ఫిరోజ్ ఉద్దీన్, హాజీ ఖాన్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు ఎమ్మెస్ రమేష్ కుమార్, తిరుపతి రాము, అనిల్, సాయ గౌడ్, బైండ్ల రాజు, జాదవ్ గణేష్ నాయక్, ఉప సర్పంచ్ వీరేందర్, కాశం నిరంజన్ సాయిలు, ముళ్ళపూడి శ్రీదేవి కృష్ణారావు, రొడ్డ విజయా లింగం, పాముల సాయిలు, మధుర బాయ్, శనిగరం సాయి రెడ్డి, ఉప సర్పంచ్ సాయిలు, గౌరవజీ లలితా రాఘవేందర్, కే . సాయిలు తదితరులు పాల్గొన్నారు.

కందకుర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-రెంజల్

రెంజల్ మండలం కందకుర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఆరు గ్యారెంటీ పథకాలను గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి సహకరిస్తుందని వారన్నారు. రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రాములు, జి. సాయి రెడ్డి గయాసొద్దీన్, జావిద్‌ఉద్దిన్, గంగా కృష్ణ ధనుంజయ్, హనుమంతరావు, లచ్చే వార్ నితిన్, బన్సియా నాయక్, బి రవి, ఉబేద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసమే పని చేస్తా

- మదన్మోహన్ ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి



ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్మోహన్

నవతెలంగాణ- తాడ్వాయి

తాను పూర్తిగా ప్రజల కోసమే పనిచేస్తానని ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్మోహన్ తెలిపారు. మండల కేంద్రంలో ఆయన మంగళవారం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నందివాడ, చిట్యాల, సంతాయిపేట గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన పలువురు యువకులు, నాయకులు మదన్మోహన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నందివాడ, నందివాడ తండాలకు చెందిన 150 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జీవితాన్ని ఎల్లారెడ్డి నియోజకవర్గానికి అంకితం చేస్తానని తెలిపారు ఎల్లారెడ్డి నియోజకవర్గం అన్ని రంగాలలో వెనుకబడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్లారెడ్డిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా మార్చి తీరుతానని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుగుణాకర్ రెడ్డి, రామచంద్రం, వెంకట్ రామ్ రెడ్డి, జంగం రాజు తదితరులు పాల్గొన్నారు

నవీపేట్‌కు విచ్చేయనున్న డిఎన్టి డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ బోర్డు సభ్యులు

నవతెలంగాణ-నవీపేట్



జాతీయ డిఎన్టి డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ బోర్డు సభ్యులుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ శివాజీ రావు ఘుగే నవంబర్ 2 వ నవీపేట్ కు విచ్చేయనున్నట్లు డిఎన్టి జిల్లా అధ్యక్షులు జాదవ్ శరత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో సంచార, అర్థసంచార జాతుల ఆర్థిక, సామాజిక స్థితిగతులను తెలుసుకునేందుకు నవీపేట్ మండల కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల డిఎన్టి జిల్లా అధ్యక్షులు జాదవ్ శరత్ నివాసంలో తేనేటి విందులో పాల్గొని జిల్లాలో గల సంచార జాతుల స్థితి గతులను అంచనా వేసి వారి అభివృద్ధికి చేయాల్సిన కృషిపై పలు సంచార జాతుల ప్రతినిధులతో చర్చించనున్నారని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

బీఆర్ఎస్ పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారు

- నభూతో..న భవిష్యత్ అన్న రకంగా సభ
- కొత్త ప్రభాకర్ పై కత్తి దాడి పట్ల ఖండన
- ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆర్డీవో కార్యాలయాల్లో ఫిర్యాదులు
- వేల్పూర్‌లో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మీడియా సమావేశం



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బీఆర్ఎస్ పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని రాష్ట్ర రోడ్ల భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం వేల్పూర్ లోని స్పైసిస్ పార్క్ మైదానంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఈనెల 2న గురువారం వేల్పూర్ స్పైస్ పార్క్ మైదానంలో ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొంటారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మనస్ఫూర్తిగా ఆశీర్వదించేందుకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తారని, న భూతో.. న భవిష్యత్ అన్న రకంగా సభ జరుగుతుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనంటువంటి అభివృద్ధి పనులు తెలంగాణలో జరిగాయన్నారు. పోరాడి సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దన్నారు. తలసరి ఆదాయం, విద్యుత్ వినియోగం, ఐటి ఉద్యోగాలు, గ్రామాల అభివృద్ధి, పచ్చదనం పెంపొందించడంలో తెలంగాణ నంబర్ వన్ గా నిలిపిన నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. త్యాగదనుడు కేసీఆర్ ఒకవైపు, ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి, తెలంగాణ ద్రోహి కిషన్ రెడ్డి మరొక వైపు ఉన్నారన్నారు. ప్రజలు ఎవరి వైపు ఉంటారో ఆలోచన చేయాలని కోరారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ పై కత్తి దాడిని మంత్రి తీవ్రంగా ఖండించారు. ఎంపీపై దాడితో ప్రజా స్వామికవాదులు తల దించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎంపీపై దాడి చేసిన కటాని రాజు కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక నేత, ఒక ఎంపిని కత్తితో పొడవటం దారుణం అన్నారు. అభ్యర్థులను అంతమొందించాలనుకునే ఆలోచన చేయటం దారుణమని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీది మొదటి నుండి నేర చరిత్రనే అని, గతంలో హైదరాబాద్‌లో మత కల్లోలాలు సృష్టించి వందల మంది నీ పొట్టన పెట్టుకున్న పార్టీ కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్‌లో 10 మంది ముఖ్యమంత్రి అభ్యర్థులు ఉన్నారని, పొరపాటున కాంగ్రెస్ అధికారం లోకి వస్తే రాష్ట్రం అల్ల కల్లోలం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి పదవి కోసం ఎంత మందినైన బలి తీసుకునే రకం కాంగ్రెస్ నైజమని, కొడంగల్ ఎన్నికల సమయంలో తుపాకీతో మంది పైకి వెళ్లిన వ్యక్తి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆర్డీవో కార్యాలయాల్లో ఎంపీపై దాడి విషయమై బిఅర్ఎస్ తరపున ఈ ఘటనపై పిర్యాదులు చేస్తామని మంత్రి తెలిపారు. అనంతరం నాయకులతో కలిసి సభ ఏర్పాట్లను పరిశీలించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-రెంజల్



మండలంలోని వీరన్న గుట్ట గ్రామంలో ఆగ్రోస్ ఆధ్వర్యంలో నిర్వాహకులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారం భించారు. ప్రభుత్వ మద్దతు ధరను రైతులు సద్వినియోగం చేసుకో వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాజు, కళ్యాణ్, హమాలీలు రైతులు పాల్గొన్నారు

నీల సింగిల్ విండో ఆధ్వర్యంలో...

మండలంలోని నీల సింగిల్ విండో ఆధ్వర్యంలో సీఈవో, రాందాస్, ఏ ఈఓ భాగ్యశ్రీ, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించుకోవాలని సూచించారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించడానికి కార్మిక వర్గం సిద్ధం కావాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బీజేపీ, బీఆర్ఎస్ లను ఓడించడానికి జిల్లా కార్మిక వర్గం సిద్ధం కావాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి వై .ఓమయ్య పిలుపునిచ్చారు. మంగళవారం ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయాల ముందు జెండాలను ఆవిష్కరించుకున్నానంతరం (ఎన్నికలు -కార్మికుల పాత్ర)అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లా అధ్యక్షులు పి. నర్సింగరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై. ఓమయ్య హాజరై మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31వ తేదీన బొంబాయి కేంద్రంలో భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, ఈ దేశంలో ఉన్న కార్మికులకు పని గంటలు అమలు కావాలని, పని గ్యారంటీ ఉండాలని, కార్మికులకు హక్కులు ఉండాలనే ప్రధాన ఉద్దేశంతో ఏఐటీయూసీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నలభై నాలుగు రకాల చట్టాలను సాధిస్తే వాటిలో బిజెపి ప్రభుత్వం కార్మికులకు గుండెకాయ లాంటి 29 చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్లు గా తీసుకొచ్చి యజమానులకు హక్కులు కల్పించారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు పెట్టబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని అప్ప చెప్పారని అన్నారు. కాంటట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని పెంచి పోషించడమే కాకుటండా అసంఘటిత రంగ కార్మికుల ఎటువంటి హక్కులు లేకుండా చట్టాలు వర్తించకుండా ఉండడం కోసం కార్మిక శాఖను నిర్వీర్యం చేశారన్నారు. జిల్లాలోని బోధన్ షుగర్ ఫ్యాక్టరీని మూసారని సారంగాపూర్ ఫ్యాక్టరీని మూసారని, బీడీ పరిశ్రమలు నిర్వీర్యం చేసి కార్మికులకు ఉపాధి లేకుండా చేశారని, కొత్త పరిశ్రమలు తీసుకురాకుండా కార్మికులకు నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని అన్నారు. ఇప్పుడు అవకాశం వచ్చింది కాబట్టి బిజెపి బిఆర్ఎస్ పార్టీలను ఓటు ద్వారా ఓడించి కార్మికుల కోసం పనిచేసే వారికి అవకాశం కల్పించాలని పిలుపునిచ్చారు. సిపిఐ సీనియర్ నాయకులు కే. భూమయ్య, జిల్లా కార్యదర్శి పి. సుధాకర్, ఏఐటీయూసీ నాయకులు హనుమాన్లు, దేవేందర్ ,అనిల్ ,హైమది బేగం, కవిత, స్వప్న, భానుచందర్ ,రాజన్న, రమేష్, సాయన్న కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో అసెంబ్లీ స్థానాలను

కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుంది

- ఆరు గ్యారంటీలను ప్రజలు విశ్వసిస్తున్నారు
- జిల్లా ఎన్నికల పరిశీలకులు జెట్టి కుసుమ కుమార్



మాట్లాడుతున్న జెట్టి కుసుమ కుమార్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో అసెంబ్లీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని, ఆరు గ్యారంటీలను ప్రజలు విశ్వసిస్తున్నారని జిల్లా ఎన్నికల పరిశీలకులు జెట్టి కుసుమ కుమార్ అన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 39వ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ భవన్ నందు మంగళవారం ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం నిజామాబాద్ జిల్లా అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు జెట్టి కుసుమ కుమార్ తో కలిసి పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు తాహిర్ బిన్ హందన్,నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశవేణు, నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపతిరెడ్డి, మాజీ మేయర్ సంజయ్ పాల్గొన్నారు. జెట్టి కుసుమ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లాలో చాలా బలంగా ఉందని , దానికి కారణం నిబద్ధత గల నాయకులు కార్యకర్తల వల్లే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇదే పనితీరును నవంబర్ 30 పోలింగ్ తేదీ వరకు కొనసాగించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లాలో 9 కి 9 అసెంబ్లీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలిచేలా చేస్తామని ఆయన అన్నారు. గతంలో తాను కర్ణాటక ఇన్చార్జిగా కూడా పని చేశానని తెలిపారు. మైసూర్ మాండ్య ప్రాంతాలలో ఎన్నికల పరిశీలకుడిగా వెళ్లానని, అక్కడ నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న క్యాడర్ మాదిరిగానే ఉండడంతో ఆ ప్రాంతాల్లో కాంగ్రెస్ తిరుగులేని ఆదిక్యతను సాధించామన్నారు. ఇప్పుడు అదే ఫలితాలు నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో కూడా పునరావృతం అవుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ లతో పాటు పార్టీ మేనిఫెస్టోలోని అంశాలు ప్రజలకు చేరువయ్యాయని, హామీలన్నింటిని నెరవేరుస్తుందని వారు విశ్వసిస్తున్నారని ఆయన అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అరాచకాలు అవినీతితో ప్రజలు విసిగి పోయారని, కేవలం కమిషన్ల కోసమే ప్రాజెక్టులు కట్టి లక్షల కోట్లు దండుకున్నారని దానికి నిదర్శనం ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వని కాళేశ్వరంతో పాటు కృంగిపోయిన మేడిగడ్డ ప్రాజెక్టుయేనని ఆయన అన్నారు. కెసిఆర్ కు మాత్రం మేనిఫెస్టో అంటే ఒక చిత్తు కాగితంతో సమానమని నోటికి వచ్చిన వాగ్దానాలన్నీ ఇచ్చి ప్రజలను తన మాయమాటలతో నమ్మించి ఓట్లు వేయించుకున్న తర్వాత ప్రజలను మోసం చేయడం కెసిఆర్ కె చెల్లుతుందని ఆయన అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలతోపాటు మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలను 100 రోజుల్లో నెరవేర్చిందనే విషయాన్ని రాష్ట్ర ప్రజలు గ్రహించి కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో ఓటు వేయబోతున్నారని గ్రహించిన కేసీఆర్ కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై దుష్ప్రచారానికి తెర లేపారని అన్నారు. దీనికి బదులుగా మొన్న మన రాష్ట్రానికి విచ్చేసిన కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కెసిఆర్‌కు వారి పార్టీ నాయకులకు ప్రత్యేక బస్సును ఏర్పాటు చేస్తామని, మీరు వచ్చి కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూడాలని సవాల్ విసిరారని దానిపై ఇప్పటి వరకు ఏ ఒక్క బీఆర్ఎస్ నాయకుడు కూడా మాట్లాడలేదని ఆయన ఎద్దేవా చేశారు.

ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ ఆరు గ్యారంటీ హామీలతో కూడిన గ్యారెంటీ కార్డును ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ పథకాలను గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధితో పాటు రేపు రాష్ట్రంలో ఏర్పడబోయే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించాలన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ గారు దేశానికి చేసిన సేవలు మరువలేని అని, ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏ.సత్యనారాయణ, అసంగటిత కార్మికుల కాంగ్రెస్ సంఘం అధ్యక్షులు కౌశల్ సమీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏబీ శ్రీనివాస్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పా గంగారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్,జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వేణు రాజ్, ఎన్ఎస్‌అజూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విపూల్ గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, మహిళా కాంగ్రెస్ నాయకులు విజయ లక్ష్మి,చంద్ర కల,ఉష,నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రితం, నగర మైనారిటీ అధ్యక్షులు ఎజాజ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్



ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీలో చేరిన కార్యకర్తలు

నవతెలంగాణ- సదాశివపగర్

సదాశివనగర్ మండల ఉత్నూర్ గ్రామానికి చెందిన 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీని వీడి మంగళవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన గ్రామస్తులందరికీ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛందంగా వచ్చి పూర్తి మద్దతు తెలిపినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి గ్రామాభివృద్ధికి కలిసి కృషి చేద్దాం అని అన్నారు.

బహుజన రాజ్యాన్ని సాధిద్దాం

- ఓట్లు మనవే సీట్లు మనవే కావాలి
- ప్రచారంలో బీఎల్ఎఫ్ నాయకులు



ప్రచారం చేస్తున్న బీఎల్ఎఫ్ పార్టీ కార్యకర్తలు

నవతెలంగాణ-కామారెడ్డి

బహుజన రాజ్యాన్ని సాధించే దిశగా మన ఓట్లు మనమే వేసుకొని మన సీట్లు మనమే కైవసం చేసుకోవాలని బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు ముద్రకోల ఆంజనేయులు అన్నారు. మంగళవారం కామారెడ్డి మండలంలోని చిన్న మల్లారెడ్డి, సారంపల్లి గ్రామాల్లో బీఎల్ ఎఫ్ రాష్ట్ర నాయకుడు ఎం. ఆంజనేయులు ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికి తిరుగుతూ బహుజన రాజ్యం కావాలంటే బహుజన నాయకుడైన, కార్మికులతో కలిసి ఉండే సిరిగాద సిద్ధరాములకు ఓట్లు వేయాలని ప్రచారం నిర్వహించారు. బహుజన నాయకుడైన బిఎల్ఎఫ్ అభ్యర్థి శిరిగాధ సిద్ధిరాములకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రజలకు కరపత్రాలను పంచుతూ ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీఎల్ఎఫ్ జిల్లా నాయకులు, గంగా మణి, శ్యామల, స్వప్న, సైయ్యద్,చంద్ర కాంత్ రెడ్డి, నాంపల్లి, గంగారెడ్డి,స్వామి, బాబు,లక్ష్మి తదితరులు ఉన్నారు.

మంత్రి కేటీఆర్ సమావేశాన్ని విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ నాయకులు

నవతెలంగాణ-దోమకొండ

నేడు మండలకేంద్రంలో నిర్వహించే మంత్రి కేటీఆర్ సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు మధుసూదన్‌రావు అన్నారు. మండల కేంద్రం లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు మధుసూదన్ రావు, జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్, నాయకుల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో జూనియర్ కళాశాల వద్ద మంత్రి కేటీఆర్ ఎన్నికల ప్రచారం సభ సమావేశం లో పాల్గొటారని, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు కార్యకర్తలు పాల్గొని సమావేశన్ని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో ఎంపీపీ శారదా నాగరాజు, సర్పంచ్ అంజలి శ్రీనివాస్, సీడిసి చైర్మన్ నర్సయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు కేసీఆర్ సంక్షేమ పథకాలు

- ఓటువేసి పోచారంను ఆశీర్వదించండి

నవతెలంగాణ-నసురుల్లాబాద్

దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేస్తున్నారని, ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా పోచారం శ్రీనివాస్ రెడ్డి కృషి చేస్తున్నారని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, నసురుల్లాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని మిర్జాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు బీఆర్ఎస్ పార్టీ ప్రచారం ప్రారంభించింది. మీర్జాపూర్ గ్రామంలో ఎంబు పోషవ్వ తన భర్త బలరాజ్ చనిపోవడంతో కుటుంబం వీధిన పడిందని, కేసిఆర్ ప్రవేశపెట్టిన రైతు బీమాతో తమ కుటుంబానికి ఆసరాగా నిలిచారని, అందుకు కేసీఆర్, పోచారానికి ఓటు వేసి గెలిపిస్తామని హామీ ఇచ్చారు. బాన్సువాడ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఇటీవల విద్యార్థులకు



ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

ప్రవేశపెట్టిన అల్పాహారం, తెల్లకార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబానికి బీమా సౌకర్యం, సన్న బియ్యం, ఆసరా పెన్షన్ పెంపు, రైతు బంధు పెంపుతో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన సీఎం కేసీఆర్ ను బాన్సువాడ నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని కోరారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే మరింత అభివృది చేస్తామన్నారు. వారంటీ లేని కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మూడు గంటల కరెంటు మాత్రమే వస్తుందని, కారు గుర్తుకు ఓటు వేస్తే మూడు పంటలు పండుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పాల్త్య విఠల్ జిల్లా కో ఆప్షన్ మెంబర్ మజీద్ సొసైటీ అధ్యక్షుడు మారుతి పటేల్ సర్పంచులు శ్యామల శ్రీనివాస్ పురం లక్ష్మీ వెంకటరమణ, జిల్లా మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షుడు గంగాధర్, నాయకులు నర్సగౌడ్, నాగన్న పటేల్ ,జంగిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు పదివేల రూపాయల పింఛన్ ఇవ్వాలి

- ద్విచక్ర వాహనాలు ఉచితంగా ఇవ్వాలి
- జిల్లా అధ్యక్షుడు చిప్పదుర్గ ప్రసాద్

నవతెలంగాణ-లింగంపేట్

వికలాంగులకు ప్రభుత్వం 10 వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపకులు జిల్లా అధ్యక్షులు ప్రసాద్ డిమాండ్ చేశారు. మండలంలోని శెట్టిపల్లి సంగారెడ్డి గ్రామంలో మంగళవారం దివ్యాంగుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా చిప్పదుర్గాప్రసాద్ మాట్లాడుతూ... అన్ని రాజకీయ పార్టీలు దివ్యాంగుల సంక్షేమం కోసం పెన్షన్ బిక్ష కాదు.. మా జన్మ హక్కుగా గుర్తిస్తూ 10 వెలకు పెంచాలని అన్నారు. దివ్యాంగుల బంధు, జీవిత బీమా, పక్కా ఇండ్ల నిర్మాణం, ఉచిత విద్యుత్, రవాణా సౌకర్యం, విద్య, వైద్యం,ఉద్యోగ, అవకాశాలు కల్పించాలని కోరారు. శారీరక



దివ్యాంగులందరికి మోటారైజ్ వాహనాలు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు దివ్యాంగుల ఓట్లు వాడుకుంటున్నారని వారికి న్యాయం చేసిన దాఖలాలు లేవని అన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్ యాదవ్, ఇప్ప రాధ, సంపత్ రాజ్, భాగ్యలక్ష్మి, తిరుపతి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక



కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు

నవతెలంగాణ-సదాశివపగర్

మండలంలోని పలు గ్రామాల నుండి వివిధ పార్టీలకు చెందిన నాయకులు మంగళవారం మదన్ మోహన్ అద్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. మండలం లోని అడ్లూర్ ఎల్లారెడ్డి, అమర్లబండ, పద్మాజివాడి గ్రామాలకు నాయకులు చేరారు.

విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచేందుకే పరీక్షలు

- మండల విద్యాధికారి రామస్వామి

నవతెలంగాణ-లింగంపేట్

విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచేందుకు రాత పరీక్షలు నిర్వహించాలని మండల విద్యాధికారి రామస్వామి అన్నారు. మండల విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం రాష్ట్ర విద్య సాధన సర్వేలో ఎంపిక కాబడిన పాఠశాలల ప్రధానో పాధ్యాయులకు, పరీక్ష నిర్వాహకులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల కనీస సామర్థ్యాలను అంచనా వేయడానికి 3,6, 9వ తరగతుల వారికీ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలో భాగంగా విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్, సోషల్ సబ్జెక్టుల పైన పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. ఈ రాష్ట్ర విద్యా సాధన సర్వే అనేది కేంద్ర విద్యా మండలి ఆదేశాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సాధన సర్వే నవంబర్ 3న రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన పాఠశాలల్లోనూ ఉంటుందన్నారు. ఈ సర్వేలో భాగంగా మండలంలో 27 పాఠశాలలు ఎంపిక అయ్యాయని అన్నా



మాట్లాడుతున్న మండల విద్యాధికారి రామస్వామి

రు. దీనికి ముందే 3,6, 9వ తరగతుల వారికి ఇప్పటికే ఆరు ప్రాక్టీస్ టెస్టులు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

పరీక్ష నిర్వాహకులుగా డిగ్రీ, బిఎడ్ చదివే విద్యార్థులను తీసుకున్నామని, వారికి ట్రైనింగ్ ఇచ్చామని చెప్పారు. సమావేశంలో ఎఫ్ఎల్ఎన్ ఎంఎన్ఓ షౌకత్ అలీ, ఎన్ఈఏఎస్ కోఆర్డినేటర్ కోటేశ్వరరావు శోభారాణి, ప్రధానోపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను గెలిపించాలి

- దోమకొండలో ప్రచారం

నవతెలంగాణ-దోమకొండ

కామారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ముఖ్యమంత్రి కేసీఆర్‌ని గెలిపించాలని కోరుతూ మండల కేంద్రం లో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రావు, జెడ్పిటిసి సభ్యుడు తిరుమల్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం చేపడుతున్న సంక్షేమ పథకాలు వివరించారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. భారీ మెజారిటీతో కేసీఆర్‌ను గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శారద నాగరాజ్, సర్పంచ్ అంజలి, ఎంపీటీసీ సభ్యులు కడారి రమేష్, నిమ్మ శంకర్, నాయకులు నల్లపు శ్రీనివాస్, బొమ్మెర శ్రీనివాస్, శ్రీకాంత్, బురి రవి, కిషన్, పాలకుర్తి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

పంచాయతీ భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- ఎంపీడీవో

నవతెలంగాణ-పిట్లం



గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారము మండలం లోని కంబాపూర్ గ్రామ నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పరిపాలన దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. అనంతరం పాఠశాలలో పోలింగ్ బూతులను పరిశీలించారు. ఓటర్ల సౌకర్యార్థం మరుగుదొడ్లు , తాగునీరు , విద్యుత్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. పాఠశాలలోని బాలికల మరుగుదొడ్ల నిర్మాణపు పనులను పరిశీలించి, పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో శివకుమార్ , పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్, పంచాయతీ సెక్రెటరీ తుకారాం పాల్గొన్నారు.

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి క్షమించరానిది

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై జరిగిన దాడి క్షమించరానిది అని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అని అన్నారు. సిపిఐ జిల్లా కార్యాల యంలో మంగళవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడులు చేయడం సరైంది కాదని దాడి చేసిన రాజు పై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించి తర్వాత గాంధీ, ఉస్మానియా కాకుండా కార్పొరేట్ ఆసుపత్రి యశోదలో ట్రీట్మెంట్ జరుగుతున్నదంటే ప్రభుత్వాసుపత్రిలో పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థమవుతున్నదని అన్నారు. ఎంపీ స్థాయి వ్యక్తికె ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు లేవంటే ప్రమాదాలు జరిగినప్పుడు సామాన్యుల పరిస్థితి ఏమిటని పాలకులను ప్రశ్నిస్తున్నామని అన్నారు. ఈ ప్రెస్ మీట్ లో సిపిఐ జిల్లా నాయకులు బి రఘురాం, రాధా కుమార్, అమర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్

పలు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం


ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఆయా గ్రామాలలో మంగళవారం బీఆర్ఎస్ మండల పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగిందని పార్టీ మండల అధ్యక్షుడు దివిటీ రమేష్ తెలిపారు. మండలంలోని జల్దిపల్లి, రాంపూర్, రాంపూర్ తండా, జల్ది పల్లి తండాలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. అదేవిధంగా పార్టీ మేనిఫెస్టో కరపత్రాలు అందజేశారు ఎల్లారెడ్డి శాసనసభ్యులు జాజాల సురేందర్‌ను మరోసారి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. కార్యక్రమంలో సర్పంచులు రవీందర్, కిషన్, ప్రకాష్, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ప్రారంభించినట్టు సింగిల్ విండో ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ తెలిపారు. మండలంలోని మంబోజి పేట, భవానిపేట్, లింగంపేట్, జల్దిపల్లి, కోమటిపల్లి, పోతాయపల్లి గ్రామాల్లో లింగంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను టెంకాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ గ్రేడ్‌కు 2203, బిగేడు 2183 క్వింటాలుకు ఇస్తామన్నారు. రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద కాపలాగా ఉన్నట్లయితే విద్యుత్ సౌకర్యం తాగునీటి సౌకర్యం కల్పించామన్నారు తేమ శాతాన్ని పరిశీలించి వెంటనే తూకం వేస్తామన్నారు. రైతులకు ఇబ్బంది కలిగితే వెంటనే సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పరంధాములు, మోహన్, రాజేందర్, దుర్గ ప్రసాద్ పాల్గొన్నారు.


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

ఇక్బాల్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే షకీల్

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, మండల కో ఆప్షన్ సభ్యులు ఇక్బాల్ ఖాన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని బోధన్ ఎమ్మెల్యే మొహమ్మద్ షకీల్ అమేర్ మంగళవారం పరామర్శించారు. సాటా పూర్ సర్పంచ్ వికార్ పాషా చిన్ననాన్న కావడంతో ఆయన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో హైమద్ ఖాన్, ఖాజా ఖాన్, సిరాజ్, స్థానిక ఎంపీటీసీ ఎస్కే అహమ్మద్ తదితరులు ఉన్నారు.


పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

కాంగ్రెస్ పార్టీలో చేరిన రెంజర్ల మాజీ ఎంపీటీసీ


కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీటీసీ

నవతెలంగాణ - ముప్కాల్

మండలంలోని రెంజర్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆకుల పెద్ద రాజన్న సోమవారం రాత్రి రెంజర్ల గ్రామంలో జరిగిన ప్రచార సభలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఆకుల పెద్ద రాజన్నకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆకుల పెద్ద రాజన్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలతో కూడిన హామీలు, సునీల్ రెడ్డిపై ఉన్న అభిమానంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యం రెడ్డి, క్యాతం గంగారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

టీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని నాయకులు అన్నారు. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఒకటి, రెండో వార్డుల్లో బి ఆర్ ఎస్ నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ మేనిఫెస్టోలోని అంశాలను వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆదిమూలం సతీష్, కౌన్సిలర్ అల్లం శీను, బి ఆర్ఎస్ నాయకులు శ్రవణ్ కుమార్, సతీష్, తిరుపతి, బిట్ల సురేందర్, పాషా తదితరులు పాల్గొన్నారు.

కోటగిరిలో ఇందిరాగాంధీ వర్ధంతి

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రంలో మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతిని సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగాధర్ దేశాయ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఆమె హయాంలో ప్రవేశపెట్టిన పథకాల గురించి మననం చేసుకున్నారు. నేటికీ గరీబి హటావో నినాదం కాంగ్రెస్ నినాదంగా మారిందని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొట్టం మనోహర్, కోటగిరి మండలాధ్యక్షుడు షాహిద్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ


ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్, సిబ్బంది

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాష్ట్రీయ ఏక్తా దివస్‌ను పురస్కరించుకుని మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ప్రతిజ్ఞ చేశారు. జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు కలెక్టరేట్ అధికారులు, సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడడానికి అంకితభావంతో కృషి చేస్తానని, తోటి వారందరిలో ఈ భావనను పెంపొందించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తానని, సర్దార్ వల్లభాయ్ పటేల్ దార్శనికతతో దేశానికి సమకూరిన అంతర్గత భద్రతను పటిష్టపరిచేందుకు తోడ్పాటును అందిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారిణి ఎన్.పద్మశ్రీ, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్

నవతెలంగాణ- రామారెడ్డి

రామారెడ్డి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దికుంట నర్సాగౌడ్ మంగళవారం మాచారెడ్డిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నర్సాగౌడ్ మాట్లాడుతూ.... బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీ ఎలాంటి బాధ్యతను అప్పగించిన నిర్వహిస్తానని అన్నారు.

బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలి

నవతెలంగాణ-తాడ్వాయి

మరోసారి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని నాయకులు కోరారు. మండలంలోని నందివాడ, నందివాడ పరిధిలోని పల్లెగడ్డ తండా పరిధిలో నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ మరోసారి ఎల్లారెడ్డిలో నల్లమడుగు సురేందర్‌ను ఆదరించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి రెడ్డి,నాయకులు నర్సింలు, నర్సారెడ్డి, సంజీవులు, గోపాలరావు, రాజు గౌడ్ మల్లికార్జున్, వినోద్ గౌడ్, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో మహాలక్ష్మి కాలనీకి చెందిన కాలనీ వాసులు బీఆర్ఎస్ పార్టీలో మంగళవారం చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పండిత్ పవన్, సంజయ్ సింగ్ బబ్లు, పోల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

నవతెలంగాణ-రెంజల్

రెంజల్ మండలం బోర్గాం, అంబేద్కర్ నగర్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇన్చార్జి ఏపిఎం భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దతు ధరకు రైతులు ధాన్యం విక్రయించాలని, దళారులతో మోస పోకూడదని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు సుమన్, సునీల్ యాదవ్, సిసిలు కృష్ణ, శివకుమార్, రాజయ్య, కంప్యూటర్ ఆపరేటర్ తస్లీమా, రైతులు నజీముద్దీన్, గంగాధర్, గ్రామ అధ్యక్షురాళ్లు వసంత్ కాంబ్లే తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనా సంఘీభావ సభకు తరలిన నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

హైదరాబాద్‌లో జరిగే పాలస్తీనా సంఘీభావ సభ, ప్రదర్శనకు నిజామాబాద్ నుండి పిడిఎస్‌యూ, ఇఫ్టు, పి వై ఎల్, ఏ ఐ కె యం యస్ నాయకులు తరలివెళ్లారు. జన్నారపు రాజేశ్వర్, శివకుమార్, సాయిరెడ్డి మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రాయిల్ దుర్మార్గంగా ఆయుధాలతో దాడులు చేయటం వలన వేల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ఇజ్రాయిల్ దుశ్చర్యకు వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయని అన్నారు. ప్రపంచ దేశాలు యుద్ధం ఆపండి అని ఇజ్రాయిల్‌ను కోరిన యుద్ధం ఆపడం లేదన్నారు. ఆయుధాల అమ్మకం కోసమే దేశాల మధ్య అమెరికా యుద్ధాలు సృష్టిస్తుందని అన్నారు. హాజరైన వారిలో నాయకులు మురళి, భారతి, బండమీద నర్సన్న, పవన్, దేవిక, స్నేహిత, శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు వెళ్లారు.

ఎమ్మెల్యే సమక్షంలో కూనేపల్లి గ్రామస్తుల చేరిక

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కూనేపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుంచి 20 మంది కార్యకర్తలు బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్ సమక్షంలో గులాబీ కండువాను కప్పుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కార్యక్ర మాలకు ఆకర్షితులై ఈ పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు రోడ్డలింగం, నరసింహారెడ్డి, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే. బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి గణేష్ బిగాల సమక్షంలో గోల్ హనుమాన్ వైశ్య సంఘం అధ్యక్షులు, జెండా బాలాజీ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ చిన్న గంగారాం సభ్యులు బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమంలో గోల్ హనుమాన్ వైశ్య సంఘం సెక్రటరీ తోట ఆంజనేయులు, సభ్యులు దొడ్లే శ్రీనివాస్,బొంపల్లి రాజేందర్ శ్రీ సంతోషి సాయి బాబా ఆలయ కమిటీ చైర్మన్ మాదని శ్రీధర్,కంఠేశ్వర్ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కొవూరి జగన్ తదితరులు పాల్గొన్నారు.

c m y k

బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన కామారెడ్డి మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్

- భర్త చంద్రశేఖర్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరిక



భర్త చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరిన వైస్‌చైర్‌పర్సన్

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. మంగళవారం హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం ఆర్ఎస్ పార్టీ క్రమశిక్షణ చర్యల్లో భాగంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు పార్టీ ఎమ్మెల్సీ, రాష్ట్ర కార్యదర్శి, కామారెడ్డి నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి అయిన సెరి సుభాష్ రెడ్డి ప్రకటించడంతో మంగళవారం ఆయన భార్య గడ్డం ఇందుప్రియతో కలిసి షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వారితోపాటు కామారెడ్డి పట్టణ 16 వార్డు కౌన్సిలర్ చాట్ల వంశీ, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు, బీసీ సెల్ కార్యదర్శి తో పాటు యూత్ కమిటీ నాయకుడు ఇమ్రాన్, వేణు, చేవెళ్ల రాజులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

సిపాయిల సేవలు వెలకట్టలేనివి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశ సరిహద్దులో పనిచేస్తున్న సిపాయిల సేవలు వెలకట్టలేనివాని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. జాతీయ సమైక్యతా దినోత్సవంగా సందర్భంగా మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ సమైక్యత, సమగ్రతలను కాపాడుతూ, దేశ రక్షణ కోసం తమ కుటుంబాలకు దూరంగా సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న సిపాయిల త్యాగాల ఫలితంగా మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని అన్నారు. పబ్లిక్ సర్వీస్‌లో ఉన్న మనం కూడా దేశం కోసం కొంత సమయం వెచ్చించాలని, అవసరమైతే అదనంగా పనిచేయాలని కోరారు. మన రాజ్యాంగం సమాజంలో 18 ఏళ్ళు నిండిన అందరికి సమానంగా ఓటు హక్కు కల్పించిందని, నైతిక బాధ్యతగా ప్రతి ఒక్కరు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయి పటేల్ దార్శనికత వళ్ళ లభ్యమైన దేశ ఏకీకరణ, దేశ సమగ్రత, భద్రత, ఐకమత్యానికి అంకితమవుతాయని ప్రతిజ్ఞ చేయించారు. ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా నిష్పక్షపాతంగా, నిర్భయంగా ఓటు వేస్తానని ఉద్యోగస్తులలో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్ర మోహన్, డిఆర్‌డిఓ సాయన్న, వివిధ కార్యాలయాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ పాటిల్

కంఠేశ్వర్: సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా భారత దేశ ప్రభుత్వ పిలుపు మేరకు రాష్ట్రీయ ఎక్తా దివాస్ కార్యాక్రమం మంగళవారం అదనపు డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎస్. జయిరామ్ అదనపు డిప్యూటి కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. గిరిరాజు ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవం కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు డిప్యూటి కమిషనర్ పోలీసులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. సిసిఆర్ బి, ఏసీపి రవీంధర్ రెడ్డి, సైబర్ సెక్యూరిటీ ఎసిపి వేణుగోపాల్ రెడ్డి, రిజర్వు ఇన్‌స్పెక్టర్స్, ఆఫీస్ సూపరింటెండెంట్లు, ఐటి కోర్ టీమ్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఏఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది, హెూమ్ గార్డ్సు సిబ్బంది పాల్గొన్నారు.




ప్రతిజ్ఞ చేస్తున్న పోలీసు అధికారులు

బీఎస్పీ టికెట్ దిశగా ఆశావాహులు

- బోధన్ ఎమ్మెల్యే బీఎస్పీ టికెట్ కోసం నలుగరి దరఖాస్తు
- రేపు అభ్యర్థిని ప్రకటించనున్న ఆర్.ఎస్.పీ

నవతెలంగాణ-బోధన్

ఎన్నికల్లో పోటీ చేసి ఎమ్మెల్యే కావాలని ఎవరికి ఆశ ఉండదు? జీవితంలో కనీసం ఒక్కసారైనా ఎమ్మెల్యే కావాలనే కోరిక ప్రతి రాజకీయ నాయకుడిలో ఉంటుంది. ఆ కోరిక నెరవేర్చుకునే దిశగా రాజకీయ నాయకులు ఉవ్విళ్లూరుతుంటారు. కాని కాలం కలిసిరాక పార్టీల టికెట్లు లభించక వెనుకబడి పోతుంటారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల సంగ్రామంలో భాగంగా ఎమ్మెల్యేగా పోటీ చేయాలని కొంతమంది నాయకులు ఆశించి బీఆర్ఎస్, కాంగ్రెస్ టికెట్లకై పోటీ పడ్డారు. కాని వారికి ఆ అదృష్టం వరించలేదు. అయినా పట్టువదలని విక్రమార్కునిలా ఎమ్మెల్యే టికెట్లకోసం ప్రయత్నిస్తూనే ఉన్నారు. బీఆర్ఎస్



పార్టీ అందరి కంటే ముందే ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రకటించగా, కాంగ్రెస్ పార్టీ మొదటి జాబితాలో తన అభ్యర్థిని ప్రకటించింది. బీజేపీ, బీఎస్పీ పార్టీలు ఇప్పటికి తమ అభ్యర్థులను ప్రకటించలేదు. బీజేపీ పార్టీలో మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాశ్ రెడ్డి పోటీలో ఉండగా మోహన్ రెడ్డికి టికెట్ వరిస్తుందంటు జోరుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇక బీఎస్పీ అభ్యర్థుల రెండవ జాబితా వెల్లడించిన అందులో బోధన్, నిజామాబాద్ అభ్యర్థులను ప్రకటించలేదు.

ఆ ముగ్గురి ప్రయత్నాలు....

బహుజన సమాజ్ పార్టీ నవంబర్ 2న మిగిలిన అభ్యర్థుల జాబితా వెల్లడించే అవకాశం ఉన్నందున ఎమ్మెల్యే టికెట్ కోసం బోధన్ నుంచి ముగ్గురు నాయకులు దరఖాస్తులు చేసుకున్నట్లు సమాచారం. వారిలో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించి భంగపడ్డ ఓ ముఖ్య నేత, అలాగే గతంలో బీఎస్పీ తరపున పోటీచేసి ఓడిపోయిన సింగడి పాండు, మరో మైనారిటీ ముఖ్య నాయకుడు ఉన్నట్లు సమాచారం. అలాగే ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి సైతం ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నాలు చేసి విరమించుకున్నారు. నియోజకవర్గంలో గల ఎస్సీ, బీసీ, మైనారిటీ ఓటర్లు తమవైపే ఉన్నారని ఖచ్చితంగా తామే గెలుస్తామని బీఎస్పీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. వీరిలో బోధన్ బీఎస్పీ టికెట్ ఎవరికి వరిస్తుందో వేచి చూడాల్సిందే.

జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు

- గురుకుల విద్యార్థిని సరాయు ఎంపిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ధర్మారం బి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల చెందిన సరయు జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్టు ప్రిన్సిపల్ సంగీత మంగళవారం తెలిపారు. హనుమకొండలోని కాకతీయ యూని వర్సిటీలో జరిగిన జాతీయ స్థాయి సీనియర్ మహిళల సాఫ్ట్‌బాల్ పోటీ ల్లో మంచి ప్రతిభను కనబరిచిన సరయు జాతీయ స్థాయి 45వ సీనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. డిసెంబర్ 4 నుంచి 8 వరకు జమ్ము కాశ్మీర్లో జరగబోయే సాఫ్ట్‌బాల్ పోటీల్లో సరయు పాల్గొను ందని ఫిజికల్ డైరెక్టర్ నీరాజరెడ్డి, పిఈటీజోష్ణ, లత సిబ్బంది అభినందించారు.




సరయును అభినందిస్తున్న ప్రిన్సిపాల్

మాచారెడ్డి మండలాన్ని దత్తత తీసుకోవాలి:ఎంపీపీ

నవతెలంగాణ-మాచారెడ్డి

మాచారెడ్డి మండ లాన్ని దత్తత తీసుకోవాలని ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు అన్నారు. మండలంలోని గజ్జానా యక్ తండాలో మంగళవారం నిర్వహిం చిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పాల్గొన్నారు. ఈసదర్భంగా సందర్భంగా ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు మాట్లాడుతూ మాచారెడ్డి మండలాన్ని దత్తత తీసుకోవాలని కోరారు. గజ్వేల్, సిద్దిపేట సిరిసిల్ల జిల్లాలు ఎలా అభివద్ధి చెందాయో అలాగే కామారెడ్డి జిల్లాకూడా అభి--వద్ధి చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు హామీ ఇచ్చారు.



మాట్లాడుతున్న ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు

ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ-ఆర్మూర్

ఎన్నికల ప్రచారంలో భాగంగా నవంబర్ 3న పట్టణంలో జరగనున్న సీఎం కేసీఆర్ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలూరు బైపాస్ రోడ్, సిద్ధుల గుట్ట దగ్గర 15 ఎకరాల విస్తీర్ణంలో సభ కోసం జరుగుతున్న ఏర్పాట్లను బీఆర్ఎస్ అభ్యర్థి ఆశన్నగారి జీవన్ రెడ్డి మంగళవారం పరిశీలించారు.సభా స్థలి ఏర్పాటు, పార్కింగ్ ప్రదేశాలు, ప్రజలకు మంచినీటి సరఫరా వంటి అంశాలపై పలు సూచనలు చేశారు. ఇదిలావుండగా సీఎం సభ గురించి బీఆర్ఎస్ శ్రేణులు నియోజకవర్గ వ్యాప్తంగా ం-విస్తతంగా ప్రచారం చేస్తున్నారు. జీవన్ రెడ్డి సతీమణి రజితారెడ్డి స్వయంగా గ్రామాల్లో పర్యటిస్తూ తన భర్త జీవన్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తూనే నవంబర్3న ఆర్మూర్‌లో జరగనున్న సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచార సభకు అన్ని వర్గాల ప్రజలు తరలి రావాలని కోరుతున్నారు. అలాగే బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభకు హాజరు కావాలని కోరుతూ ఆర్మూర్ పట్టణంలోగల అన్ని కుల సంఘాల సభ్యులకు స్వయంగా ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

అధికారులు వారి వారి నియోజకవర్గాలకు సంబంధించిన

పూర్తి సమాచారాన్ని కలిగి ఉండాలి

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

నవతెలంగాణ-కామారెడ్డి

సాధారణ పరిశీలకులకు లయజన్ అధికారులుగా నియమించిన వారు అయా నియోజక వర్గాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని కలిగి ఏ విషయం అడిగిన తడబాటు లేకుండా సమాధానం చెప్పేలా సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జుక్కల్,. యెల్లారెడ్డి, కామారెడ్డి నియోజక వర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులతో పాటు వ్యయ పరిశీలకులు జిల్లాకు రానున్నందున రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో అధికారులు ఉండేందుకు ఏర్పాట్లను మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశీలకులకు మార్గ నిర్దేశకులుగా అన్ని దగ్గరుండి చూసుకోవలసిన భాద్యత లైజన్ అధికారులపై ఉందని అన్నారు. కాబట్టి నియోజక వర్గాలకు సంబంధించి రూట్ మ్యాప్, పోలింగ్ బూతుల వివరాలు, అధికారుల ఫోన్ నెంబర్లు తదితర సమగ్ర సమాచారం ఆకళింపు చేసుకొని , పరిశీలకుల సూచనల మేరకు దినచర్య పర్యటనకు సంబంధించి పక్కాగా కార్యాచరణతో ఉండాలని అన్నారు. సిస్టం, ఇంటర్నెట్, ప్రింటర్ తదితర ఎక్విప్మెంట్ తో ప్రతి నియోజక వర్గానికి ఒక సెట్ అప్ ఇక్కడే ఏర్పాటు చేసుకొని బుధవారం నుండే కార్యకలాపాలు నిర్వహించాలని ఆదేశించారు. పరిశిలకులు బసచేసే గదులను పరిశీలించి ఆయా గదులలో టి.వి. ఇంటర్నెట్ సదుపాయం కల్పించాలని, కాలింగ్ బెల్ వచ్చిన వెంటనే వెళ్లే విధంగా ఆఫీస్ సబార్డినేట్ లు అలర్ట్ గా ఉండాలన్నారు. కిచన్, భోజన శాల, కారిడార్ గదులను పరిశీలించి తగు ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. లయజన్ అధికారులు తమ టీమ్ తో సమన్వయంగా ఉంటూ ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఒక మహా యజ్ఞంలా నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి రఘునందన్ , ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీనివాస్, తహశీల్దార్ లత, లయజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఇంటింటికి ప్రచారంలో గణేష్ బిగాల

- **మంగళ హారతులతో స్వాగతం పలికిన మహిళలు**



ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ -కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే , బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గణేష్ బిగాల మంగళవారం కోటగల్లీ, ధోబి గల్లీ,చంద్ర నగర్, రోటరీనగర్, వివేకానంద కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ ఓటు వేసి గెలిపించాలని కోరారు. నిజామాబాద్ నగరంలో ప్రతిష్టాత్మకంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మించామని తెలిపారు. గతంలో చిన్న పాటి వర్షం పడితే ఎల్లమ్మ గుట్ట రైల్వే కమాన్ వద్ద ట్రాఫిక్ జామ్ అయ్యేది. రైల్వే కమాన్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించి నగర ప్రజలకు ట్రాఫిక్ వెతల నుండి విముక్తి కల్పించమన్నారు. న్యాల్‌కల్ రోడ్డుకు బి.టి.రోడ్డు వేసి విశాలంగా మార్చామన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి రోజు మంచి నీరు ఇచ్చామన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మీ -షాదీ ముబారక్ పథకాలు అందించమన్నారు. బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారం లోకి వచ్చిన వెంటనే ప్రతి రేషన్ షాపులో సన్న బియ్యం, 400 రూ.లకే వంట గ్యాస్ ఇస్తామన్నారు.నిజామాబాద్ నగరం మరింత అభివృద్ధి చెందాలన్నా సంక్షేమం రావాలన్నా బి.ఆర్.ఎస్ పార్టీ అధికారం లోకి రావాలన్నారు. కారు గుర్తుకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్ ,బి.ఆర్.ఎస్ పార్టీ నగర అధ్యక్షులు సిర్ప రాజు,మాజీ కార్పొరేటర్ సిర్ప సువర్ణ,7వ డివిజన్ నాయకులు కంచర్ల సంతోష్, గాండ్ల లింగం,పుప్పాల రవి, బగ్గలి అజయ్, నర్సింగ్, అగ్గు సంతోష్, అనిల్ రావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మీరే నా బలం.. నా బలగం

- **చేపల ఎగుమతిలో మనమే టాప్**
- **రెడిమేడ్‌తో ఉపాధికి పెద్ద దెబ్బ**
- **ముదిరాజ్, ఎంబిసి కులాల ఆత్మీయ సమ్మేళనంలో బాజిరెడ్డి గోవర్ధన్**

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మీరే నా బలం.. మీరే నా బలగం.. మీరందరూ చూపే ప్రేమ ఆదరణ వల్లే గత 40 ఏళ్ళుగా రాజకీయంలో ఉన్నానని, ఒకపక్క నక్సలైట్లు, ఇంకోపక్క ప్రతి పక్షాలు నాపై దాడులు ఉధృతం చేశాయని, ఆనాటి నుండి నేటి వరకు ఎన్నో రకాలుగా ఇబ్బందులు, కష్టాలు చాలా ఉన్నాయని, చేపల ఎగుమతిలో మనమే టాప్‌లో నిలిచామని ఎమ్మెల్యే, రూరల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. మంగళవారం డిచ్ పల్లి మండలంలోని నడిపల్లి శివారులోని జి కన్వెన్షన్, ఎస్ ఎల్ జి ఫంక్షన్ హాల్ లలో ముదిరాజ్,ఎంబిసి కులాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు ముదిరాజ్,ఇతర ఎంబిసి కులాల సంక్షేమానికి దాదాపు రూపాయలు 6 కోట్ల నిధులతో ముదిరాజ్, రజకులు, కుమ్మరి, ఓడ్డఎర, మేదరి,మేర కులాల సంక్షేమానికి కమ్యూనిటీ హాల్స్, పెద్దమ్మ తల్లి దేవాలయాలు, ప్రహరి గోడలు, నిర్మాణం పూర్తయిందని పేర్కొన్నారు.చేపల ఎగుమతిలో తెలంగాణ అగ్ర భాగాన నిలిచిందని అన్నారు. ప్రతిపక్ష నాయకులు కల్లబొల్లి మా టలు నమ్మవద్దని సూచించారు.సీఎం కేసీఆర్ ముదిరాజ్, ఎంబిసి కులస్థుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తూ ఉచితంగా చేపపిల్లలను, ఉచితంగా విద్యుత్ పంపిణీ చేయడ´మే కాకుండా వారికి సబ్సిడీపై వాహనాలను అందించి ప్రోత్సహించినట్టు తెలిపారు. దీంతో తెలంగాణ చేపలను ఎగుమతి చేసే స్థాయికి చేరిందని పేర్కొన్నారు. ముది రాజ్‌ల అభ్యున్నతి గురించి ఆలోచించింది సీఎం కేసీఆర్ ఒక్కరేనని కొనియాడారు. ఇంతకాలం దేశాన్ని పాలించిన కాంగ్రెస్, బీజేపీ చేసిందేమీ లేదన్నారు. ఇప్పుడు మళ్లీ ఓటు వేయాలంటూ వస్తున్నారని, వారు ఏం చేశారో నిలదీయాలని సూచించారు.ఆంతకుముందు తెలంగాణ అమర వీరుడు ముదిరాజ్ పోలీస్ కిష్టయ్యకు రెండు నిమిషాలు మౌనం పాటించారు .జిల్లలో ఒకే ఒక బీసీ ఎమ్మెల్యే ఉన్నాడని ఎలాగైనా అ బీసీ ఎమ్మెల్యే లేకుండా చేయడానికి కొందరు పూనుకున్న రాని, ఈసారి నీయోజకవర్గ ప్రజలు గేలిపిస్తే ఐదవ సారి అవుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఒక మంచి పదవి ఇచ్చే అవకాశం ఉందన్నారు.అర్టీసి చైర్మన్ పదవి ఇవ్వక ముందు అది నష్టాల్లో ఉండేదని, ముఖ్యమంత్రి ఇచ్చిన అ భద్యతలను సంతోషం తో స్వీక´రించి నేడు ఆర్టీసీ లాభాల బాటలోకి తేవడం జరిగిందన్నారు. ఏభద్యత ఇచ్చిన దానికి పూర్తిగా న్యాయం చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నిజామాబాద్ రూరల్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ వి. జి గంగాధర్ గౌడ్, లల్లు ముదిరాజ్ (గోల్డ్ మెన్), ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ , ముదిరాజ్ నాయకులు, మొచ్చ శ్రీనివాస్, సిరికొండ మండల అధ్యక్షులు శ్రీనివాస్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ముదిరాజ్,ఇతర కులాల ముఖ్య నాయకులు, నరాల సుధాకర్, ఎంపిటిసి డీకోండ సరితా సుదిర్, జడ్పిటీసిలు, ఎంపీపీలు, మండలాల అధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపిటిసిలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి

మంత్రి వేములకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బాల్కొండ నియోజకవర్గ నలుమూలల గ్రామాల నుండి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి ప్రజల్లో విశేష ఆదరణ లభిస్తోంది. పలు కుల సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు. ఏర్గట్ల మండలం బట్టాపూర్ గౌడ సంఘం, కమ్మర్ పల్లి గోసంగి సంఘం, భీంగల్ మండలం పిప్రి గ్రామం నుండి వడ్డెర సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. అభివృద్ధి ప్రదాత వేముల ప్రశాంత్ రెడ్డికే మా ఓటు అంటూ పలువురు సంఘ నేతలు, మహిళలు ముక్త కంఠంతో నినదించారు. అందుకు సంబంధించిన తీర్మాన పత్రాలు మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ తనకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేయడం పట్ల హర్షం వెలిబుచ్చారు. రానున్న రోజుల్లో వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభకు తరలిరండి

నవతెలంగాణ-బాల్కొండ

వేల్పూర్‌లో జరిగే బాల్కొండ నియోజకవర్గం ప్రజా ఆశీర్వాద సభకు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి పిలుపునిచ్చారు. బాల్కొండ మండల కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు.

డ్రైవర్లను ఓట్లు అడిగే హక్కు బీఆర్ఎస్‌కు లేదు : ఏఐటీయూసీ

నవతెలంగాణ-ఆర్మూర్

ఆటో డ్రైవర్లకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమి లేదని ఏఐటియుసి జిల్లా నాయకులు అరేపల్లి సాయిలు అన్నారు. మంగళవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ 104 సంవత్సరాల ఆవిర్భావం సందర్భంగా నాయకులు జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాడు స్వతంత్ర ఉద్యమంలో అనేక పోరాటాలు నిర్వహించి కార్మికుల హక్కుల కోసం ఎఐటీయూసీ పోరాడిందన్నారు. ఢిల్లీ.ఆంధ్ర, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో ఆటో డ్రైవర్స్ కు ప్రతి సంవత్సరం పదివేల రూపాయలు ఇచ్చి ఆదుకుంటుంటే, పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల హక్కులను కేసిఆర్ కాలరాస్తున్నరని అన్నారు. ఆటో డ్రైవర్స్‌ను ఆదుకోవడంలో కేసిఆర్ ప్రభుత్వం పూర్తిగా వివక్ష చూపిందని..ప్రమాదంలో మరణించిన లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో డ్రైవర్ కుటుంబానికి ఐదు లక్షల రూపాయల ప్రమాద ఇస్తానని ప్రకటించి తొమ్మిది సంవత్సరాలు దాటినా ఇప్పటి వరకు ఏ ఒక్క డ్రైవర్ కుటుంబాన్ని ఆదుకున్న పాపాన పోలేదన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా, రాజేశ్వర్, కిష్టయ్య పెరిజ్, రహీం, బాలయ్య. సుధాకర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

- **2న వేల్పూర్‌కు ముఖ్యమంత్రి కేసీఆర్ రాక**
- **బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రేగుంట దేవేందర్**



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ఈనెల 2న వేల్పూర్ మండల కేంద్రంలోని స్పైసిస్ పార్క్‌లో జరిగే బాల్కొండ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రేగుంట దేవేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాల్కొండ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి తరపున ప్రచారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కానున్నారని తెలిపారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి కి మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడం ద్వారా ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రంలోనే బాల్కొండ నియోజకవర్గానికి ఓ ప్రత్యేకమైన గుర్తింపును తీసుకువచ్చిన ఘనత మంత్రి ప్రశాంత్ రెడ్డిది అన్నారు. అభివృద్ధి అంటేనే ప్రశాంత్ రెడ్డి... ప్రశాంతి రెడ్డి అంటేనే అభివృద్ధి అన్న విధంగా బాల్కొండ నియోజకవర్గం ముందుకు దూసుకు పోతోందన్నారు. మంత్రి ప్రశాంత్ రెడ్డిని ముచ్చటగా మూడోసారి బాజీ మెజారిటీతో గెలిపించాలని మండల ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారన్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్, రైతుబంధు సమితి మండల కో-ఆర్డినేటర్ బద్దం రాజేశ్వర్, బీఆర్ఎస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యుడు అహ్మద్ హుస్సేన్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు మల్యాల సుభాష్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు కొత్తపల్లి రఘు, నాయకులు లోలపు సుమన్, అజ్మత్ హుస్సేన్, పొడేటి శంకర్, నోముల నరేందర్, అవారి మురళి, సంత రాజేశ్వర్, సైదు నర్సయ్య, సాదుల రాజన్న, కటిక శ్రీనివాస్, కొంటి కంటి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.